21. వాస్తవానికి, ఇది ఒక దివ్యమైన[1] ఖుర్ఆన్; بَلْ هُوَ قُرْاٰنٌ مَّجِيْدٌ ۝

22. సురక్షితమైన ఫలకం (లౌ'హె మ'హ్ఫూ'జ్)లో[2] (వ్రాయబడి) ఉంది. فِيْ لَوْحٍ مَّحْفُوْظٍ ۝

## 86. సూరహ్ అ'త్-'తారిఖ్

سُوْرَةُ الطَّارِقِ

అ'త్-'తారిఖ్: రాత్రివేళ వచ్చేది, The Night-Comer, కాంతివంతమైన నక్షత్రం. దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది ఆరంభ మక్కా కాలంలో అవతరింపజేయబడింది. బహుశా 4వ సంవత్సరంలో. ఇందులో 17 ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

1. ఆకాశం మరియు రాత్రివేళ వచ్చే నక్షత్రం (అ'త్-'తారిఖ్) సాక్షిగా! وَالسَّمَآءِ وَالطَّارِقِ ۝

2. రాత్రి వేళ వచ్చేది (అ'త్-'తారిఖ్) అంటే ఏమిటో నీకు ఎలా తెలుస్తుంది? وَمَآ اَدْرٰىكَ مَا الطَّارِقُ ۝

3. అదొక అత్యంత ప్రకాశవంతమైన నక్షత్రం. النَّجْمُ الثَّاقِبُ ۝

4. కనిపెట్టుకొని ఉండేవాడు (దేవదూత) లేకుండా ఏ వ్యక్తి కూడా లేడు.[3] اِنْ كُلُّ نَفْسٍ لَّمَّا عَلَيْهَا حَافِظٌ ۝

5. కావున మానవుడు తాను దేనితో సృష్టించబడ్డాడో గమనించాలి! فَلْيَنْظُرِ الْاِنْسَانُ مِمَّ خُلِقَ ۝

6. అతడు విసర్జించబడే (చిమ్ముకుంటూ వెలువడే) ద్రవపదార్థంతో సృష్టించబడ్డాడు. خُلِقَ مِنْ مَّآءٍ دَافِقٍ ۝

7. అది వెన్ను మరియు రొమ్ము ఎముకల يَّخْرُجُ مِنْۢ بَيْنِ الصُّلْبِ وَالتَّرَآئِبِ ۝

1. చూడండి, ఖుర్ఆన్‌ను సంబోధించిన సందర్భానికి, 50:1.
2. చూడండి, 13:39 మరియు 43:4. ఉమ్ముల్ కితాబ్, అంటే లౌ'హె మ'హ్ఫూ'జ్. సురక్షితమైన ఫలకం, మూల గ్రంథం. అంటే యథాస్థితిలో, భద్రంగా ఉంచబడిన గ్రంథం
3. చూడండి, 13:11 మరియు 82:10-12.

మధ్య భాగం నుండి బయటికి వస్తుంది.

إِنَّهُۥ عَلَىٰ رَجْعِهِۦ لَقَادِرٌ ۝٨

**8**. నిశ్చయంగా, ఆయన (సృష్టికర్త), అతనిని మరల బ్రతికించి తేగల సామర్థ్యం గలవాడు!

يَوْمَ تُبْلَى ٱلسَّرَآئِرُ ۝٩

**9**. ఏ రోజయితే రహస్యవిషయాల విచారణ జరుగుతుందో!

فَمَا لَهُۥ مِن قُوَّةٍ وَلَا نَاصِرٍ ۝١٠

**10**. అప్పుడు అతనికి (మానవునికి) ఎలాంటి శక్తి ఉండదు మరియు ఏ సహాయకుడునూ ఉండడు.[1]

وَٱلسَّمَآءِ ذَاتِ ٱلرَّجْعِ ۝١١

**11**. వర్షం కురిపించే ఆకాశం సాక్షిగా![2]

وَٱلْأَرْضِ ذَاتِ ٱلصَّدْعِ ۝١٢

**12**. (చెట్లు మొలకెత్తేటప్పుడు) చీలిపోయే భూమి సాక్షిగా!

إِنَّهُۥ لَقَوْلٌ فَصْلٌ ۝١٣

**13**. నిశ్చయంగా, ఇది (ఈ ఖుర్ఆన్, సత్యా సత్యాలను) వేరుపరచే వాక్కు (గీటురాయి).

وَمَا هُوَ بِٱلْهَزْلِ ۝١٤

**14**. మరియు ఇది వృథా కాలక్షేపానికి వచ్చినది కాదు.

إِنَّهُمْ يَكِيدُونَ كَيْدًا ۝١٥

**15**. (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా వారు (నీకు విరుద్ధంగా) కుట్రలు పన్నుతున్నారు.[3]

وَأَكِيدُ كَيْدًا ۝١٦

**16**. మరియు నేను కూడ పన్నాగం పన్ను తున్నాను.

فَمَهِّلِ ٱلْكَٰفِرِينَ أَمْهِلْهُمْ رُوَيْدًۢا ۝١٧

**17**. కనుక నీవు సత్యతిరస్కారులకు కొంత వ్యవధినివ్వు![4] వారి పట్ల మృదువుగా వ్యవహరించు.(1/2)

---

**1**. అల్లాహ్ (సు.తా.) శిక్షనుండి తప్పించుకోవటానికి.

**2**. అర్-రజ్'ఉ: తిరిగి రావటం. వర్షం కూడా మళ్ళీమళ్ళీ వస్తుంది కాబట్టి ఈ పేరుతో పిలువబడుతుంది.

**3**. చూడండి, 34:33.

**4**. చూడండి, 7:182-183